గ్రామ పంచాయతీ కార్మికుల అరెస్టుకు నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు, జీపీ కార్మికులు

మఠంపల్లి, డిసెంబర్ 18 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఉద్యమిస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మండల గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు నెలవారీ జీతాలు సక్రమంగా ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో ఆపలేరని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు సయ్యద్ రన్‌మియా, గ్రామ పంచాయతీ కార్మికులు భూక్య సైదానాయక్, మామిడి అంజయ్య, వీరస్వామి, ధరావత్ మోతీలాల్, మైసయ్య తదితరులున్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి : ఎంఈఓ

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 18 : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో బయోలాజికల్ సైన్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టును ఆయన ప్రారంభించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిలకర శ్రీనివాస్, నాగరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రకు ఇమాంపేట కేజీబీవీ విద్యార్థులు

విహార యాత్రకు బస్సులో వెళ్తున్న ఇమాంపేట కేజీబీవీ విద్యార్థులు

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 18 : మండల పరిధిలోని ఇమాంపేట గ్రామ సమీపంలో గల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విజ్ఞాన, విహార యాత్రకు బయల్దేరారు. ఈ సందర్భంగా యాత్రలో భాగంగా రామప్ప దేవాలయం, లక్కవరం, భద్రకాళీ ఆలయం, వేయి స్తంభాల గుడిని విద్యార్థులు సందర్శించనున్నారు. నాలుగు బస్సుల్లో యాత్రకు వెళ్లిన 200 మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు స్నాక్స్, టిఫిన్లు, భోజన సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

ఉపాధి హామీ పనులను గుర్తించాలి : డీఆర్డీఓ అప్పారావు

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీఓ అప్పారావు

తుంగతుర్తి, డిసెంబర్ 18 : ఉపాధి హామీ పథకం కింద 2025–26ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టనున్న పనులను గుర్తించాలని డీఆర్డీఓ అప్పారావు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిర్దేశించిన గ్రామాల్లో యాక్షన్ ప్లాన్, ఐదు నెలల ప్రణాళిక, గ్రౌండింగ్ నర్సరీలు, తాటి, ఈత విత్తనాల సేకరణ పనులు గుర్తించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓలు, ఏపీఓలు, టీఏలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లు పరిశీలన

మండలంలోని పీర్యతండాలో ఇసుక రీచ్‌ల ఏర్పాటు కోసం పరిశీలిస్తున్న అధికారులు

మద్దిరాల, డిసెంబర్ 18 : మండలంలోని పాలేరు వాగు ప్రవహించే గ్రామాలైన ముకుందాపురం, జి.కొత్తపల్లి, పీర్యాతండా గ్రామాల్లో ఇసుక లభించే చోట్లను జిల్లా భూగర్భ జలవనరులు, మైనింగ్, మండల రెవెన్యూ అధికారులు బుధవారం పరిశీలించారు. తాసీల్దార్ అమీన్‌సింగ్ మాట్లాడుతూ మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ఇసుక రీచ్‌లు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఇసుక రీచ్‌లకు అనువైన ప్రాంతాలు లేవని భూగర్భ జలవనరులు, మైనింగ్ శాఖ అధికారులు తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు.

సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి : సీఐ

వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రఘువీర్‌రెడ్డి

నాగారం, డిసెంబర్ 18 : వ్యాపారస్తులు తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని సీఐ రఘువీర్‌రెడ్డి సూచించారు. మండలంలోని నాగారం బంగ్లా గ్రామంలో రెండ్రోజుల క్రితం జరిగిన చోరీ కేసులో అప్రమత్తమైన పోలీసులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంక్ యజమానులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలకు బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, కానిస్టేబుళ్లు ఎల్లయ్యగౌడ్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలి : పీడీఎస్‌యూ

సూర్యాపేటటౌన్, డిసెంబర్ 18 : విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు కారణమవుతున్న నారాయణ విద్యాసంస్థలను రాష్ట్ర వ్యాప్తంగా రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేశ్, నవీన్, పవన్, వినయ్, ప్రవీణ్, విజయ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఉద్యోగ అవకాశం
★ మిర్యాలగూడ పరిసర ప్రాంతంలో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంలో పనిచేయుటకు MBA పూర్తి చేసిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర : 9396610312

నటినటులు కావలెను
షార్ట్ ఫిలిమ్స్‌లో నటించుటకు నటనపైన ఆసక్తి గల నూతన నటినటులు కావలెను. శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్స్ ప్రొడక్షన్. గడ్డం ఉపేందర్ డైరెక్టర్. సంప్ర॥9010012948.
NLG-339880

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

పెద్దగట్టు జాతర ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

దురాజ్‌పల్లి గుట్ట కింద గల కోనేరును పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

చివ్వెంల, డిసెంబర్ 18 : వచ్చే ఏడాది ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు జరుగనున్న పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లిలో గల పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయాన్ని బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. జాతర ఏర్పాట్లకు ప్రతి కార్యక్రమానికి ఓ ప్రత్యేకాధికారిని నియమించాలని అధికారులను ఆదేశించారు. జాతర సజావుగా నిర్వహించడానికి కావాల్సిన పనుల అంచనా విలువలను సిద్ధం చేయాలని సూచించారు. జాతర పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పర్యవేక్షణకు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌లను గుడిపైన, కింద ఏర్పాటు చేయాలన్నారు. సిబ్బందికి పాసులు జారీ చేయాలని సూచించారు. ప్రోటోకాల్ కోసం ఓ అధికారిని నియమించాలన్నారు. భక్తులకు నిత్యం తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎ.సులోచన, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రవి, ఈఓ కుశలయ్య, వార్డు కౌన్సిలర్ భాషా, తాసీల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ శ్రీధర్, మిషన్ భగీరథ అధికారులు శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, ఏంపీడీఓ సంతోశ్ కుమార్, పూజారులు శ్రీశైలం, శ్రీను ఉన్నారు.

సైన్స్ ఫెయిర్‌కు రావాలని కలెక్టర్‌ను ఆహ్వానం

సూర్యాపేటటౌన్ : ఈ నెల 19, 20 తేదీల్లో కోదాడ పట్టణంలో నిర్వహించనున్న జిల్లా సైన్స్ ఫెయిర్‌కు రావాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు సైన్స్ ఫెయిర్ ఆహ్వాన కమిటీ బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో కలిసి ఆహ్వానించింది. కార్యక్రమంలో జెల్లా ప్రసాద్, కో–కన్వీనర్ శేషగాని శ్రీనివాస్‌గౌడ్, లక్కపాక ప్రవీణ్‌కుమార్, కస్తూరి కిషన్ ప్రసాద్, గులాం జహంగీర్, యామ రమేశ్, మోతిలాల్‌నాయక్ ఉన్నారు.

మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి : చింతబాబు మాదిగ

అంబేద్కర్ కాలనీ నుంచి ర్యాలీ తీస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కోదాడటౌన్/కోదాడ రూరల్, డిసెంబర్ 18 : ఎస్సీ వర్గీకరణ అమలుకు మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చింతాబాబు మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్ మాదిగ అన్నారు. ఈ నెల 13 నుంచి కోదాడ నియోజకవర్గంలో మాదిగలను చైతన్య పరిచేందుకు చేపట్టిన బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా బుధవారం పట్టణంలో అంబేద్కర్ కాలనీ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. జనవరి 19న జరిగే మాదిగల గర్జన సభకు గ్రామస్థాయి నుంచి మాదిగలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల అబ్రహం, పట్టణాధ్యక్షుడు ఏర్పుల చిన్ని మాదిగ, కౌన్సిలర్ గంధం యాదగిరి, కంభంపాటి శ్రీను, పాండు, రంగయ్య, పిడమర్తి బాబురావు పాల్గొన్నారు.

రామకృష్ణ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

గరిడేపల్లి, డిసెంబర్ 18 : తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, అప్పన్నపేట మాజీ సర్పంచ్ లింగబోయిన రామకృష్ణ మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని అప్పన్నపేట గ్రామంలో రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాంసైదులు, నాయకులు రాపోలు నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కడప ఇసాక్, పిడమర్తి అంజి, పెండెం వీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ రాజ్ మహ్మద్, మాజీ మండలాధ్యక్షుడు యడవెల్లి వెంకట్‌రెడ్డి, ధనుంజయనాయుడు, పోలిశెట్టి అంజయ్య, బాదె నర్సయ్య తదితరులున్నారు.

ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలి : సీపీఎం

నాగారం, డిసెంబర్ 18 : ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం నాయకులు కడెం కుమార్, దేవరకొండ యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. గుడిపూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కండె భిక్షం, సీపీఎం మండల సభ్యులు మహేందర్, పద్మ ఉన్నారు.

సీపీఐది ఘనమైన చరిత్ర : వెంకటేశ్వర్లు

సూర్యాపేటటౌన్, డిసెంబర్ 18 : భారతదేశంలో సీపీఐ పార్టీది ఘనమైన చరిత్ర అని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన పట్టణ కౌన్సిల్ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. డిసెంబర్ 30న నల్లగొండలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దోరెపల్లి శంకర్, చామల అశోక్, ఖమ్మంపాటి రాము, జి.రాజారాం, ఎండీ.పాషా, పెండ్ర కృష్ణ, ఎడెల్లి శ్రీకాంత్, వాడపల్లి వెంకన్న, గోపి ఉన్నారు.

సేవాశ్రమంలో జన్మదిన వేడుకలు

కోదాడ రూరల్, డిసెంబర్ 18 : పట్టణ పరిధిలోని అశోక్‌నగర్‌లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల సేవాశ్రమంలో పట్టణానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు కేతిరెడ్డి రామిరెడ్డి, వరలక్ష్మి మనవడు సుక్రుత్ ఆతార్ మొదటి పుట్టిన రోజును బుధవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు కృష్ణకాంత్, నిహారిక, బంధువులు, సేవాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

నేరేడుచర్ల, డిసెంబర్ 18 : మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో గల మదర్సాలో చదివే విద్యార్థులకు ఆ కాలనీ మసీద్ కమిటీ సభ్యుడు హుస్సేన్, కలీమ్ బుధవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ముస్లిం సోదరుడు తాను ఏడాదిలో సంపాదించిన ధనంలో 2.5 శాతం పేదలకు సాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాపోలు నవీన్‌కుమార్, రజాక్, మున్వర్, ఖాజా, జానీ, నిసార్, ఇస్మాయిల్, సైదా ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలకు నిధులు మంజూరు

హుజూర్‌నగర్, డిసెంబర్ 18 : పట్టణ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ మేరకు రూ. 11.90కోట్ల నిధులను బుధవారం ప్రభుత్వం మంజూరు చేసింది. వాటిలో జూనియర్ కళాశాలకు రూ.7.25 కోట్లతో నూతన భవన నిర్మాణం, రూ.4.65 కోట్లతో డిగ్రీ కళాశాలకు మొదటి అంతస్తు నిర్మాణం కోసం వినియోగించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

మతి స్థిమితం లేని వ్యక్తి మృతి

చివ్వెంల, డిసెంబర్ 18 : మండలంలోని ఉండ్రుగొండ గ్రామ శివారులో గల స్వామి నారాయణ గురుకుల పాఠశాల సమీపంలో ఎస్ఆర్‌ఎస్పీ కాల్వ దగ్గర ఎన్‌హెచ్ 65పై పక్కన మతి స్థిమితం లేని వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ మహేశ్వర్ తెలిపిన వివరాలు.. మున్సిపాలిటీ పరిధిలోని దురాజ్‌పల్లికి చెందిన మెండికత్తి ప్రశాంత్(29) తల్లి చిన్నతనంలోనే చనిపోగా అదే గ్రామానికి చెందిన బంధువులు ప్రశాంత్, అతడి సోదరిని చేరదీశారు. ఈ క్రమంలో ప్రశాంత్ గత ఐదేండ్లుగా మతి స్థిమితం కోల్పోయి రోడ్ల వెంట తిరుగుతన్నాడు. బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రశాంత్ ఉండ్రుగొండ శివారులో ఎన్‌హెచ్ 65 పక్కన మృతి చెంది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అయితే ప్రశాంత్ మృతికి గల కారణాలు తెలియరాలేదు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణకు ప్రభుత్వ ప్రకటన అభినందనీయం : రాంరెడ్డి

సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 18 : గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షం, డీఏఓ రామకృష్ణారెడ్డి, డీటీలు కండ్లమయ్య, రుక్మొద్దీన్, లావణ్య, స్రవంతి, రాంరెడ్డి, ఆర్ఐ జానకీ రాంరెడ్డి, గోపి పాల్గొన్నారు.

నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి : సీపీఎం

మద్దిరాల, డిసెంబర్ 18 : మండలంలోని నిరుపేదలకే మొదటి విడుతలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి : వెంకటేశ్వర్‌రావు

అనంతగిరి, డిసెంబర్ 18 : మాజీ సర్పంచులు గ్రామాల్లో చేసిన పనులకు రావాల్సిన బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలకు ఐదేండ్లు సేవలు చేసిన సర్పంచులను ప్రభుత్వం విస్మరించడం సరికాదన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో పెండింగ్ బిల్లులపై ప్రతి పక్షం ప్రస్తావించినా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడం లేదని మండిపడ్డారు.

కబడ్డీ అసోసియేషన్ మండలాధ్యక్షుడిగా నరేశ్

గరిడేపల్లి, డిసెంబర్ 18 : కబడ్డీ అసోసియేషన్ మండలాధ్యక్షుడిగా రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు నరేశ్ ఎన్నికయ్యారు. నరేశ్ ఎన్నిక పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మండలాధ్యక్షుడిగా అల్లం ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

అభివృద్ధిని కాలరాస్తున్న ఎమ్మెల్యే సామేల్ : బీఆర్ఎస్

తుంగతుర్తి, డిసెంబర్ 18 : నియోజకవర్గ ప్రాంత అభివృద్ధిని ఎమ్మెల్యే మందుల సామేల్ కాల రాస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు తడకమళ్ల రవికుమార్ విమర్శించారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే సామేలక్ష గెలిచిన మూడు నెలలకే తుంగతుర్తి నుంచి మానాపురం వరకు రూ.20కోట్లతో రోడ్డు నిర్మాణానికి హడావుడిగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేశారని విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బొంకూరి మల్లేశ్, మధు, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేశ్, చింతకుంట్ల సురేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందాలి

• మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ

తిరుమలగిరి, డిసెంబర్ 18 : విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బుధవారం ఆమె విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి : సోమయ్య

హుజూర్‌నగర్, డిసెంబర్ 18 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఫణిగిరి గట్టు ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షుడు ఎలక సోమయ్య ఆధ్వర్యంలో ఆర్డీఓ శ్రీనివాసులుకి బుధవారం వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సభ్యులు వెంకన్న, సైదులు, నాగరాణి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇండ్ల సర్వే

అర్వపల్లి, డిసెంబర్ 18 : మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది. కమిటీ సభ్యులతో కలిసి 17 మంది ఎన్యుమరేటర్లు ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి ఇండ్లకు వెళ్లి సర్వే చేస్తున్నారు. తిమ్మాపురం గ్రామంలో సర్వే తీరును బుధవారం ఎంపీడీఓ గోపి పరిశీలించారు.

చలికాలంలో పిల్లలపై శ్రద్ధ వహించాలి : డాక్టర్ ఆశ్రితారెడ్డి

నూతనకల్, డిసెంబర్ 18 : చలికాలంలో పిల్లలకు శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ ఆశ్రితారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో బుధవారం ఆమె ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీహెచ్‌ఓ చరణ్‌నాయక్, పీహెచ్‌ఓ తారమ్మ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులున్నారు.

ఉపాధి కూలీ చెల్లించాలి : సీపీఐ

నూతనకల్, డిసెంబర్ 18 : మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించిన కూలీని వెంటనే చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ అధికారులను కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేసి రెండు నెలలు గడుస్తున్నా డబ్బులు రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సైదులు, మహేశ్, ఉప్పులయ్య ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

పోలీస్‌స్టేషన్‌లో మొక్క నాటుతున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

నడిగూడెం, డిసెంబర్ 18 : ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ పోలీసులకు సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. కొత్త వ్యక్తుల కదిలికలపై నిఘా ఉంచాలని, రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చే వారి పట్ల మర్యాదగా మెలగాలన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కేసులు, ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అనంతరం స్టేషన్‌లో మొక్క నాటారు. ఆయన వెంట మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఎస్ఐ అజయ్‌కుమార్, డీసీఆర్‌బీ ఎస్ఐ యాకుబ్, ఎస్పీ సీసీ సందీప్ పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని నినాదాలు చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

ఇథనాల్ కంపెనీకి అనుమతులు రద్దు చేయాలి

• లేకపోతే ఆందోళనలు చేపడుతామని పలు గ్రామాల ప్రజల హెచ్చరిక

మోతె, డిసెంబర్ 18 : ఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసే వరకూ పోరాటాలు చేస్తామని నాయకులు పిలుపునిచ్చారు. మోతె మండలం సర్వారం గ్రామంలో బుధవారం ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ గ్రామ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ మోతె మండలం రావి పహాడ్‌లో నిర్మిస్తున్న ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీ పనులు పూర్తయితే చుట్టుపక్కన గ్రామాలైన ఆత్మకూర్ (ఎస్) మండలం శెట్టిగూడెం, కోటపహాడ్, మోతె మండలం సర్వారం, కూడలి, అప్పన్నగూడెం, బురకచర్ల, గోల్‌తండా, మేకలపాటి తండా, సిరికొండ గ్రామాలతోపాటు అనేక గిరిజన తండాలపై కాలుష్యం ప్రభావం ఉంటుందని తెలిపారు. ఈ కంపెనీ కాలుష్యం వల్ల శ్వాసకోశ, చర్మ, గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురయ్యే ప్రమాద ఉందని చెప్పారు. దీని మూలంగా భవిష్యత్తులో 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదని, పంటలు పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్‌లోకి వదిలితే భూగర్భ జలాలు కలుషితంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వం, కలెక్టర్ జోక్యం చేసుకొని ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 24 మందితో ఎన్ఎంకే ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మట్టిపల్లి సైదులు, నారబోయిన వెంకట్‌యాదవ్, ఆవుల నాగరాజు యాదవ్, నల్లెడ మాధవరెడ్డి, గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, కాకి సురేందర్‌రెడ్డి, కాంపాటి దిలీప్, కాకి నారాయణరెడ్డి, జంపాల స్వరాజ్యం, అలుగుబెల్లి వెంకట్‌రెడ్డి, పోడపంగి ముత్తయ్య, సర్వారం గ్రామ నాయకులు, వెంకటేశ్వర్‌రావు, మేకల గురుకిష్ణ, ఉప్పుల మధుసూదన్, పల్స మల్సూర్, వీరబోయిన లింగయాదవ్, మేకల రామన్న, బాలాజీనాయక్, నల్లాల శ్రీను, ఉప్పుల సందీప్ పాల్గొన్నారు.

కేవీకేలో వరి విత్తనంపై క్షేత్ర సందర్శన

రైతులకు డ్రాప్ సీడర్‌పై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

గరిడేపల్లి, డిసెంబర్ 18 : మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ , ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆర్థిక సాయంతో నిర్వహిస్తున్న డీఎస్ఆర్ ప్రాజెక్టులో భాగంగా కేవీకేలో వరి విత్తనంపై బుధవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించినట్లు శాస్త్రవేత్త, ఇన్‌చార్జి హెడ్ డి.నరేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ హిల్ డ్రాప్ సీడర్ పరికరం పనితీరుపై అవగాహన కల్పించారు. డ్రాప్ సీడర్ ద్వారా నేరుగా వరి విత్తడంతో కూలీల సమస్య తగ్గుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఏ.కిరణ్, డి.ఆదర్శ్, టి.మాధురి, ఏ.నరేశ్, కేవీకే సిబ్బంది రాంరెడ్డి, సైదులు, హరిశ్చంద్రప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

కోమటిపల్లిలో మొదలైన ఇంటింటి చెత్త సేకరణ

పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరిస్తున్న సిబ్బంది

అర్వపల్లి, డిసెంబర్ 18 : కోమటిపల్లిలో దాదాపు 9 నెలల నుంచి గ్రామపంచాయతీ ట్రాక్టర్ పనిచేయక పొదల మధ్య నిరుపయోగంగా ఉన్న గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఫొటోతో ఇటీవల నమస్తే తెలంగాణ పత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు మంగళవారం ట్రాక్టర్‌కు మరమ్మతులు చేయించారు. బుధవారం నుంచి ట్రాక్టర్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరించింది. ఎంపీఓ గోపి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

టాలెంట్ టెస్టులతో పోటీతత్వం పెరుగుతుంది : ఎంఈఓ సలీంషరీఫ్

కోదాడ రూరల్, డిసెంబర్ 18 : టాలెంట్ టెస్ట్‌లు విద్యార్థుల్లో పోటీతత్వం, ఆలోచన శక్తిని పెంపొందిస్తాయని ఎంఈఓ ఎండీ సలీంషరీఫ్ అన్నారు. పట్టణ జడ్పీహెచ్‌ఎస్‌లో సూర్యాపేట జిల్లా బయోసైన్స్ ఫోరం అధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం డి.మార్కెండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాలీబాల్ జిల్లా పోటీల్లో కోదాడ టీమ్‌కు ప్రథమ స్థానం

కోదాడ రూరల్, డిసెంబర్ 18 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన సీఎం కప్ వాలీబాల్ జిల్లా పోటీల్లో బాలికల కోదాడ రూరల్ టీమ్ ప్రథమ స్థానం సాధించినట్లు కోచ్, పీడీ జి. రవి తెలిపారు. ఫైనల్ పోటీలో హుజూర్‌నగర్ జట్టుపై వీరు విజయం సాధించినట్లు పేర్కొన్నారు.

నడిగూడెం : సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు నడిగూడెం మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నందిని కబడ్డీ పోటీల్లో, అదే విధంగా నడిగూడెం గ్రామానికి చెందిన నాగవరపు రోహిత్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు.

ఉచిత వైద్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

నేరేడుచర్ల, డిసెంబర్ 18 : మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బెనర్జీ ఆస్పత్రిలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బచ్చల కూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత పారంభించారు. హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణుడు రాపోలు కరుణాకర్ ఆధ్వర్యంలో టూడీ ఎకో, ఈసీజీ, రక్త పరీక్షలు, బీపీ, షుగర్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. 300కి పైగా రోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ సురిగి సైదులు, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాపోలు నర్సయ్య, వైద్యాధికారి నాగిణి, జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ చైర్‌పర్సన్ బట్టు మధు, సత్యనారాయణ రెడ్డి, సభ్యులు ఉన్నారు.